ప్రజల గొడవే ఆయనది

తెలంగాణ ప్రజల ఆరాధ్యుడు కాళోజీ

నేడు తెలంగాణ భాషా దినోత్సవం

- పనులు పూర్తికాక కళాక్షేత్రం ప్రారంభం వాయిదా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి
అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి
అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అన్న కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ ఆరాధ్యుడు. స్వాతంత్ర్య సమరమైనా, రజాకార్ల అరాచకాలనైనా, హక్కుల ఉద్యమాలైనా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమమైనా కాళోజీది కీలకపాత్ర. అన్యాయాన్ని నిర్మొహమాటంగా, నిర్భయంగా, నిక్కచ్చిగా నిలదీసిన ధైర్యశీలి కాళోజీ. భాషల్లో రెండు రకాలుంటాయని, ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష, పలుకు బడుల భాష గావాలెనని కాళోజీ స్పష్టం చేశారు. అందుకే ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటూ వస్తున్నాం. ప్రజల గొడవను తన గొడవగా 'నా గొడవ' పేరుతో అద్భుతమైన రచనలు చేశారు. కాళోజీ జయంతిని శనివారం (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోబోతున్నాం. ఈ సందర్భంగా హన్మకొండలో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని ఘనంగా ప్రారంభించి కాళోజీకి నివాళులర్పించాలని భావించినా పనులు పూర్తి కాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసింది.

కర్నాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా రట్టిహల్లిలో సెప్టెంబర్ 9, 2014లో కాళోజీ రంగారావు-రామబాయమ్మకు జన్మించిన కాళోజీ అసలు పేరు రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరావురాజ కాళోజీ. ఆయన సోదరుడు కాళోజీ రామేశ్వర్‌రావు ఉర్దూ కవి. కర్నాటకలో జన్మించిన కాళోజీ కాజీపేట మండలం మడికొండలో స్థిర నివాసం ఏర్పర్చుకున్నారు. మడికొండలోనే ప్రాథమిక విద్యనభ్యసించారు. హన్మకొండ, హైదరాబాద్‌లోని చౌమహల్‌లో కాలేజీ విద్యనభ్యసించారు. హైదరాబాద్‌లో ఉన్నత విద్య పూర్తి చేశారు. 1939లో న్యాయశాస్త్రంలో పట్టభద్రులయ్యారు. ఆర్యసమాజ్, గ్రంథాలయ ఉద్యమం, ఆంధ్ర మహాసభ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. రజాకార్ల అరాచకాలపై గళమెత్తినందుకు కాళోజీని నిజాం రాజు వరంగల్ నగర బహిష్కరణ చేశారు. స్వరాజ్య సమరం సమయంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులను బహిష్కరిస్తే వారిని నాగ్‌పూర్ యూనివర్సిటీలో చేర్పించి ఆదుకున్నారు.

అనునిత్యం ప్రశ్నించే గొంతుక కాళోజీ

కాళోజీ తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీలో కవిత్వం రాశారు. 1995లో ఆయన 'ఇది నా గొడవ' ప్రచురించారు. భూస్వాములను, రజాకార్లను, పాలకులను ఎవరిని వదలకుండా ప్రజల పక్షాన నిలిచిన మహామనిషి కాళోజీ. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని సత్యాగ్రహ ఉద్యమ సందర్భంలో 25 ఏండ్ల వయస్సులోనే జైలుకు వెళ్లారు. ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రచయితల సంఘాలకు నాయకత్వం వహించారు. మాడపాటి హన్మంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పివి.నర్సింహారావుతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1958లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1958 నుంచి 1960 వరకు ఎమ్మెల్సీగా కొనసాగారు.

పద్మవిభూషణ్ కాళోజీ

కాళోజీ కవిత్వానికి 1972లోనే తామ్రపత్ర పురస్కారం లభించింది. 1992లో కాకతీయ విశ్వవిద్యాలయం కాళోజీకి గౌరవ డాక్టరేట్ పట్టా ఇచ్చి సత్కరించింది. 1992లో భారత ప్రభుత్వం దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్‌ను బహూకరించింది.

కాళోజీ రచనలు

1. అణా కథలు, 2. భారత దేశయాత్ర, 3. పార్థివ వ్యయము, 4. కాళోజీ కథలు, 5. నా గొడవ, 6. జీవన గీత, 7. తుది విజయం మనది, 8. తెలంగాణ ఉద్యమ, 9. ఇదీ నా గొడవ, 10. బాపూ!బాపూ!! బాపూ!!!

నేడు కాళోజీ జయంతి

కాళోజీ నారాయణరావు జయంతిని శనివారం ఘనంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.ఉదయం కాళోజీ జంక్షన్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అనంతరం హన్మకొండ హరిత హోటల్‌లో కాళోజీ జయంతోత్సవాలను నిర్వహిస్తారు. ఈ సభలోనే 2023 సంవత్సరానికి కాళోజీ పురస్కారానికి ఎంపికైన కవి జయరాజ్‌కు అందించనున్నారు.

మహబూబాబాద్ జిల్లాకు చెందిన జయరాజ్ వివక్ష లేని సమసమాజం కోసం తన సాహిత్యాన్ని సృజించారు. మనిషికి, ప్రకృతికి మధ్య వున్న అవినాభావ సంబంధాన్ని విశ్లేషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళోజీ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి తెలంగాణ భాషా దినోత్సవం అధికారికంగా జరుపుకోవడమేగాక ప్రతియేటా సాహిత్యరంగంలో సేవలందిస్తున్న వారికి కాళోజీ పురస్కారంతోపాటు రూ.10,01,116 బహుకరిస్తారు. ఇప్పటి వరకు 8 మంది కవులు, రచయితలు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. జయరాజ్ తొమ్మిదో గ్రహీత.

కాళోజీ పురస్కార గ్రహీతలు

2015	అమ్మంగి వేణుగోపాల్
2016	గోరటి వెంకన్న
2017	రావులపాటి సీతారాం
2018	అంపశయ్య నవీన్
2019	కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి
2020	రమా చంద్రమౌళి
2021	పెన్నా శివరామకృష్ణ
2022	రామోజు హరగోపాల్
2023	జయరాజ్

పీఆర్ ఇంజినీరింగ్ శాఖలో సంబరాలు

- నేటి నుంచి 12 తేదీ వరకు
- కొత్త కార్యాలయాలకు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా కొత్త శోభను సంతరించుకోనుంది. ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు మంజూరు చేసిన కార్యాలయాలు, పోస్టులతో ఆశాఖలో శనివారం నుంచి సంబరాలు ప్రారంభం కానున్నాయి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ విస్తరణలో భాగంగా కొత్తగా 87 ఆఫీసులను మంజూరు చేశారు. తద్వారా అధికారులు, ఇంజినీర్లకు భారీగా పదోన్నతులు రావడంతోపాటు ప్రజలకూ నాణ్యమైన సేవలు అందనున్నాయి. గతంలో ఎప్పుడూలేనివిధంగా వేల కోట్లు రూపాయలతో పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను నిర్మించిన సంగతి తెలిసిందే. భారీ వర్షాలతో వరదలొచ్చి దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు చేసి వినియోగంలోకి తెచ్చిన విషయమూ విదితమే. పాత రోడ్లకు మరమ్మత్తులు చేయడంతోపాటు కొత్తగా వేస్తున్న రోడ్లు సైతం సాధారణ ప్రజలు, వాహనదారులకు మేలైన సేవలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 20 వేల 800 కోట్ల రూపాయలు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం ఖర్చుచేసింది. జనాభా పెరగడం, గత కొంత కాలంగా కొత్త రెవన్యూ డివిజన్లు, మండలాలు మంజూరవుతున్న నేపథ్యంలో రోడ్ల నెట్‌వర్క్ పెంచాల్సి రావడం తదితర కారణాలతో కొత్త కార్యాలయాలను సైతం ముఖ్యమంత్రి మంజూరు చేయడం సంతోషకరమైన విషయం. ఇందులో రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తన్నీరు హరీశ్‌రావు చొరవ తీసుకుని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు సహకరించారు. ఈ తరుణంలో ఈనెల 9 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా కార్యాలయాలు మంజూరైన జిల్లాల్లో ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. ఆయా జిల్లాల్లోని మంత్రుల సమయాల మేరకు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈనేపథ్యంలో శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఖైరతాబాద్‌లో ఉన్న రంగారెడ్డి జిల్లా పరిషత్‌లో పీఆర్ సీఈ-1, పీఆర్ సీఈ-2 కార్యాలయాలను ఆ తర్వాత హైదరాబాద్ జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఆఫీసు ఉప్పల్‌లో ప్రారంభిస్తారు.

COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED
Regd. Office: 'Amrutha Castle', 5-9-16, Saifabad,
Opp: Secretariat, Hyderabad - 500 063
CIN: L70102TG1991PLC012714
Tel: + 040-66533618, E-mail: contact@countryclubmail.com,
Website: www.countryclubindia.net

32వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం మరియు వ్యవస్థల మూసివేత ప్రకటన

1. ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా కంపెనీ యొక్క సభ్యులందరవు వార్షిక సర్వసభ్య సమావేశం ("32వ వార్షిక సమావేశం") మీటింగ్ అథెంటికేషన్ (వీసీ)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవీఎం) ద్వారా శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023న మ. 03 గంటల లకు నిర్వహించబడును.
2. 32వ వార్షిక సమావేశం మరియు వార్షిక నివేదికకు సంబంధించిన [illegible] కలిగిన సభ్యులు రిజిస్టర్డ్ చిరునామాకు లేదా ఈ-మెయిల్ అడ్రస్ రూపంలో తమ పేరు, డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో నమోదు కలిగిన క్లయింట్ ఐడి/ డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో నమోదు కలిగిన క్లయింట్ ఐడి మరియు ఆర్థిక సంవత్సరం 2022-23 యొక్క వార్షిక నివేదిక యొక్క ఎలక్ట్రానిక్ రూపం https://countryclubindia.net/files/annual_report/32nd.pdf పై కూడా అందుబాటులో ఉంటుంది.
3. [illegible] సభ్యులు అందరూ తెలియచేయునది ఏమనగా
(ఎ) వార్షిక నివేదిక, 32వ వార్షిక సమావేశం మరియు ఇతర వివరాలు యొక్క ఎలక్ట్రానిక్ రూపాన్ని [illegible] www.countryclubindia.net పై అప్‌లోడ్ చేయబడినది.
(బి) సమావేశానికి, 29.09.2023 న ఉ.10.00గంటలకు (భా.కా.ప్ర) ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించబడును.
(సి) శుక్రవారం, 29.09.2023 సా.5.00గం.ల తరువాత వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ద్వారా ఓటింగ్ అనుమతించబడదు.
(డి) 32వ వార్షిక సమావేశం యొక్క వీడియో కాన్ఫరెన్స్ యొక్క ఎలక్ట్రానిక్ రూపం www.countryclubindia.net పై మరియు ఎవోటింగ్ వెబ్‌సైట్ www.evotingindia.com పై అందుబాటులో ఉంచడం జరుగును.
(ఇ) [illegible] రిజిస్టర్డ్ చిరునామాకు లేదా ఈ-మెయిల్ అడ్రస్ రూపంలో రిజిస్టర్ చేసుకున్నట్లయితే మాత్రమే ఎలక్ట్రానిక్ రూపంలో ఓటింగ్‌ను పొందుటకు అర్హులు ఉంటారు.
(ఎఫ్) ఇ-ఓటింగ్‌కు సంబంధించిన విధివిధానాలు మరియు సమస్యలు ఉదాహరణకు, ఓటింగ్ ప్రక్రియ (వీడియోకాన్ఫరెన్సింగ్) నిర్వహించే విధానం www.evotingindia.com నందు అందించిన ఎవోటింగ్ మాన్యువల్ లేదా helpdesk.evoting@cdslindia.com నందు చూసుకోగలరు లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్ సంబంధించిన ఏదేని సమాచారాలు కావలెను, దయచేసి సంప్రదించగలరు శ్రీ. రాజేష్ దత్తా, ఎసోసియేట్, సీ.డి.ఎస్.ఎల్, 25వ అంతస్తు, మాతుశ్రీ ఫ్యూచర్స్, మహర్షి కార్వే రోడ్, ఎస్.ఎస్ తాళ్ల చౌక్, లోయర్ పరేల్ (ఎ), ముంబాయి-400013 లేదా 18002005533 పై కాల్ చేయండి.
5. సభ్యులు ఎవరైనా (రిమోట్ ఆథెంటికేషన్ అండ్ మల్టీపుల్ రిజిస్ట్రేషన్స్) రూల్స్, 2015 మరియు సంవత్సరపు చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 మరియు అందులోని నిబంధనలకు అనుగుణంగా సంస్థ యొక్క ఈక్విటీ షేర్లకు సంబంధించి తమ పేరు నమోదు కలిగి ఉన్నట్లయితే మాత్రమే ఓటింగ్ హక్కు కలిగి ఉంటారు. 23 సెప్టెంబర్, 2023 నాటికి [illegible] 29 సెప్టెంబర్, 2023 నాటికి [illegible] కలిగి ఉన్నవారు మాత్రమే ఓటింగ్‌కు అర్హులు ఉంటారు.

For M/s. COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED
Sd/-
Y. VARUN REDDY
VICE-CHAIRMAN, JMD & COO
DIN: 01905757
Place: Hyderabad
Date: September 08, 2023

దసరా, సంక్రాంతి, ఉగాది పండుగలకు లక్కీ డ్రా

- ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే ప్రయాణికులకూ ప్రతి నెలా లక్కీ డ్రా : ఆర్టీసీ ఎండీ సజ్జనార్
- రాఖీ పండుగ లక్కీ డ్రాలో విజేతలకు నగదు పురస్కారాలు అందజేత

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రాఖీ పౌర్ణమి లక్కీ డ్రా స్ఫూర్తితో ఇక నుంచి ప్రతి దసరా, సంక్రాంతి, ఉగాది పండుగలకు లక్కీ డ్రాలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి వారిని సన్మానిస్తామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. టీఎస్ఆర్టీసీ రాఖీ పౌర్ణమి లక్కీ డ్రా విజేతలకు నగదు పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్ ఎంజీబీఎస్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. 33 మంది విజేతలకు సంస్థ ఉన్నతాధికారులతో కలిసి సజ్జనార్ నగదు పురస్కారాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాఖీ పండుగ సందర్భంగా మహిళల కోసం ఆగస్టు 30, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. ప్రతి రీజియన్‌లో ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ రూ.15 వేలు, తృతీయ రూ.10 వేల చొప్పున మొత్తం రూ.5.50 లక్షలు అందజేసినట్టు చెప్పారు. లక్కీ డ్రాకు అనూహ్య స్పందన వచ్చిందని, దాదాపు 3 లక్షల మంది మహిళా ప్రయాణికులు ఇందులో పాల్గొన్నారని చెప్పారు. ఒక మంచి కార్యక్రమంలో పాల్గొని విజేతలను సన్మానించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. విజేతలలో గృహిణులు, ఉపాధ్యాయినీలు ఎక్కువగా ఉన్నారని, వారంతా 10 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వరకు ప్రయాణం చేస్తూ.. ఆర్టీసీ బస్సుతో అనుబంధం కలిగి ఉండటం హర్షణీయమన్నారు. రాఖీ పౌర్ణమి రోజు రికార్డు స్థాయిలో రూ.22.65 కోట్ల ఆదాయం సమకూరిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఒక్క రోజులో ఇంత మొత్తం ఆదాయం రాలేదన్నారు. ఈ ఏడాది రాఖీ పండుగకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 3 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రయాణికుల ఆదరణ, ఉద్యోగుల సమిష్టి కృషితో పాటు అధికారుల పక్కా ప్రణాళిక వల్ల సంస్థకు రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరిందన్నారు. పండుగల రోజుల్లో సిబ్బంది త్యాగం చేస్తూ సేవలు అందిస్తున్నారని, వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే ప్రయాణికులకూ ప్రతి నెలా లక్కీ డ్రా నిర్వహించాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. రెండేండ్లలో టీఎస్ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రయాణికులే కేంద్రంగా అనేక కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందని చెప్పారు. త్వరలోనే మరో 1000 బస్సులను సంస్థ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ వరకు కొత్త బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం ఇప్పటికే 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే, హైదరాబాద్‌లో ప్రత్యేకంగా మహిళల కోసం మరో నాలుగు రూట్లలో (113 జెడ్/ఎం, 222ఏ, 9 ఎక్స్/272, 9 వై/ఎఫ్) లేడీస్ స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించినట్టు తెలిపారు.

లక్కీ డ్రాలో గెలుపొంది నగదు పురస్కారాలు అందుకున్న మహిళా ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యులు ఆర్టీసీ బస్సుతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. టీఎస్ఆర్టీసీ సేవల్ని ఎప్పటికీ మరచిపోలేమని కొనియాడారు. ప్రయివేటు వాహనాల్లో వెళ్లడం అంత సురక్షితం కాదంటూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం తమకు ఎంతో ఆనందాన్ని కల్గిస్తుందంటూ పలువురు విజేతలు తెలిపారు. ఈ లక్కీ డ్రాలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 7వ తరగతి విద్యార్థిని కె.ప్రాంజల్ ద్వితీయ నగదు బహుమతి గెలుపొందడం విశేషం. తన తమ్ముడికి రాఖీ కట్టేందుకు గుడిహత్నూరకు బస్సులో ప్రయాణించిన ఆ బాలిక.. లక్కీ డ్రా సదుపాయాన్ని వినియోగించుకుంది. చిన్నతనంలోనే నగదు పురస్కారం అందుకోవడం పట్ల ఆ బాలికను సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకటేశ్వర్లు, సీటీఎం జీవన ప్రసాద్, సీఈఐటీ రాజశేఖర్, సీఎఫ్ఎం విజయపుష్ప, రంగారెడ్డి, సికింద్రాబాద్, హైదరాబాద్ ఆర్ఎంలు శ్రీధర్, ఖుస్రోషా ఖాన్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారులకు రుణాలు

- ఎంఎస్ఎంఇ ఎడిసి చంద్ర శేఖర్ వెల్లడి

హైదరాబాద్ : ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ పథకం ద్వారా భారతీయ హస్తకళా సంప్రదాయాలను పునరుద్ధరించనున్నామని కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ (ఎడిసి) చంద్ర శేఖర్ అన్నారు. త్వరలో చేతివృత్తుల వారికి కూడా ఎంఎస్ఎంఇల కింద రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న వరంగల్‌లో దీన్ని ప్రారంభించనున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ప్రారంభమైన మూడు రోజుల పారిశ్రామిక అండ్ ఇండెక్స్‌పో (ఇండెక్స్‌పో)ను ఆయన ప్రారంభించారు. ఆదివారం వరకు ఎక్స్‌పో జరుగనుంది. హస్తకళాకారులు, చేతివత్తుల వారికి రుణాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్‌లో దీన్ని వివిధ మంత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద చేతి వృత్తిదారులకు ఏడాదికి 5 శాతం వడ్డీ రేటుతో రూ.1 లక్ష వరకు రుణాలను అందించనున్నామన్నారు.

గత ఉత్తర్వులనే అమలు చేయండి

- విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు

హైదరాబాద్ : వినాయక విగ్రహాల నిమజ్జనం వ్యవహారంపై గతేడాది ఇచ్చిన ఉత్తర్వులనే ఈ ఏడాది కూడా అమలు చేయాలని ప్రభుత్వానికి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ)తో చేసిన విగ్రహాలను హుస్సేన్‌సాగర్, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయరాదని చెప్పింది. పీవోపీ విగ్రహాలను తాత్కాలిక నీటి కొలనుల్లోనే నిమజ్జనం చేయాలని సూచించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ శుక్రవారం ఆదేశించింది. గత మధ్యంతర ఉత్తర్వులు ఇంకా అమల్లోనే ఉన్నాయని గుర్తు చేసింది. వాటిని ఎత్తేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణను ఈ నెల 25కి వాయిదా వేసింది. గత మధ్యంతర ఉత్తర్వులను ఉల్లంఘించారని, గత ఏడాది హుస్సేన్‌సాగర్‌లో పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేశారని పిటిషనర్ న్యాయవాది చెప్పారు. విగ్రహాల నిమజ్జన వ్యవహారంపై కొత్తగా తయారు చేసిన నిబంధనలను ప్రభుత్వం సమర్ధించింది. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు విచారణను ఈ నెల 25కి వాయిదా వేసింది.

ఎస్వీభట్టిని సత్కరించిన బార్ అసోసియేషన్

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఎస్వీ భట్టిని హైకోర్టు బార్ అసోసియేషన్ శుక్రవారం సత్కరించింది. కార్యక్రమంలో హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరధే, ఇతర న్యాయమూర్తులు, ఏజీ బీఎస్ ప్రసాద్, బార్ కౌన్సిల్ చైర్మెన్ నర్సింహారెడ్డి పీపీ రాజేందర్‌రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మళ్లీ బీఆర్ఎస్‌లో చేరతారు

- ఆ మూడు పార్టీలు ఒక్కటే
- బీజేపీ పదాధికారుల సమావేశంలో కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిస్తే, వాళ్లు మళ్లీ బీఆర్ఎస్‌లోనే చేరతారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు ఒకేరకమైన పార్టీలనీ, వాటికి పరస్పర అవగాహన ఉన్నదని చెప్పారు. 2014లో ఏడుగురు, 2018లో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారని ఉదహరించారు. శుక్రవారంనాడిక్కడ జరిగిన బీజేపీ పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ, రాచరిక పార్టీలు, అవినీతి ప్రభుత్వాలకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడే శక్తి ఒక్క బీజేపీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు.

నేడు హైదరాబాద్‌లో ఆర్జీయూకేటీ బాసర స్నాతకోత్సవం

- ముఖ్యఅతిథిగా మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) బాసర ఆరో స్నాతకోత్సవ కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని బ్రహ్మకుమారిస్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ మేరకు ఆర్జీయూకేటీ బాసర వీసీ ప్రొఫెసర్ వి వెంకటరమణ హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, గౌరవ అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుబ్రహ్మణ్యం, ప్రత్యేక అతిథులుగా ఐఏఎస్ అధికారులు జయేష్ రంజన్, వాకాటి కరుణ, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఈసీ సభ్యులు ప్రొఫెసర్ కృష్ణారెడ్డి పాల్గొంటారని చెప్పారు.

బిజినెస్

భారత్‌కు అంత సులభం కాదు..!

- 8-9 శాతం వృద్ధి కష్టమే డెలాయిట్ దక్షిణాసియా సీఈఓ అంచనా

న్యూఢిల్లీ : భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ప్రతీ ఏడాది సగటున 8-9 శాతం వృద్ధి రేటును సాధించాల్సి ఉంటుందని డెలాయిట్ దక్షిణ ఆసియా సీఈఓ రోమల్ శెట్టి అన్నారు. ఇందుకోసం స్థిర వృద్ధి రేటు అవసరమన్నారు. రానున్న 20 ఏండ్ల పాటు ప్రతీ ఏడాది కూడా 8 నుంచి 9 శాతం వరకు జీడీపీ పెరుగుదల ఉంటేనే అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని పేర్కొన్నారు. 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని ప్రధాని నరేంద్ర మోడీ పదేపదే పేర్కొంటున్న విషయం తెలిసిందే. కాగా.. ప్రస్తుత పరిస్థితుల్లో అది అంత సులభమైన విషయం కాదని రోమల్ పేర్కొన్నారు. ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే ప్రతి సంవత్సరం 8-9 శాతం పెరుగుదలను నమోదు చేస్తున్నాయన్నారు.

అంతరిక్ష రంగంలో భారత్‌లో ఇప్పటికే 200 స్టార్టప్ సంస్థలు ఉన్నాయని అన్నారు. 2040 కల్లా ఇవి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని అంచనా వేశారు. వ్యవసాయం, అంతరిక్షం, సెమీకండక్టర్, విద్యుత్ వాహనాల రంగంలో ఉన్న అవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం కూడా 16 వేల నుంచి 18 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివద్ధి, వాణిజ్యానికి ఇది మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు.

మరో నాలుగు జిల్లాల్లో బంగారం నగలకు హాల్‌మార్కింగ్

- తప్పనిసరి చేసిన కేంద్రం

న్యూఢిల్లీ : తెలంగాణలోని మరో నాలుగు జిల్లాల్లో బంగారం నగలకు హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బంగారు నగల హాల్‌మార్కింగ్‌కు సంబంధించిన మూడో దశను కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. దేశ వ్యాప్తంగా కొత్తగా 55 జిల్లాల్లో ఈ మార్కింగ్‌ను తప్పనిసరి చేయగా.. తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా 9 జిల్లాలను చేర్చింది. తాజా నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో 17, తెలంగాణలో 12 జిల్లాల్లో ఈ నిబంధన అమల్లోకి వచ్చినట్లయ్యింది. ఇప్పటికి రెండు దశలను అమలు చేసిన ప్రభుత్వం తాజాగా మూడో దశలో 16 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 55 కొత్త జిల్లాలను చేర్చింది. తెలంగాణలో ఇది వరకు మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం జిల్లాలు మాత్రమే ఈ నిబంధన పరిధిలో ఉండగా.. తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చింది.

మధ్యప్రదేశ్ పర్యాటకంలో విస్తృత పెట్టుబడులకు ఓ అవకాశం

- ఆ రాష్ట్ర టూరిజం డిప్యూటీ డైరెక్టర్ వెల్లడి

హైదరాబాద్ : మధ్యప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగంలో విస్తృత పెట్టుబడులకు అవకాశ